ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని 17 జిల్లాలను కలుపుతూ 540 కిలో మీటర్ల విస్తరణ చేపట్టే 5 మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది.

2. భారత్, శ్రీలంకల మధ్య రక్షణ రంగానికి సంబంధించి పలు కీలక ఒప్పందాలు కుదిరాయి.

3. పర్షియన్ గల్ఫ్ లో అమెరికా దాడికి ప్రతికారంగా రెండు యూఎస్ నౌకలతో పాటు 8 చమురు ట్యాంకర్లపై దాడి చేసినట్లు ఇరాన్ తెలిపింది.

4. అహ్మదాబాద్‌లో జరిగిన వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్ స్టేజ్-3 ముగింపు రోజున భారత్ 2 స్వర్ణాలు, 4 కాంస్య పతకాలు సాధించింది.

**FUR. REV CABINET- RAILWAY**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని 17 జిల్లాలను కలుపుతూ 540 కిలో మీటర్ల విస్తరణ చేపట్టే 5 మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని 14 జిల్లాల్లో 656 కిలోమీటర్ల మేర లైన్లను విస్తరించేందుకు 10 వేల 700 కోట్ల రూపాయలకు పైగా ఖర్చుతో కు 3 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో ఖరగ్‌పూర్ - ఝూర్సుగూడ 4వ లైన్, కట్నీ - పెండ్రా రోడ్ 4వ లైన్, బిలాస్‌పూర్ - పెండ్రా రోడ్ 3వ లైన్ ప్రాజెక్టులు ఉన్నాయి. అలాగే

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని 17 జిల్లాలను కలుపుతూ 10 వేల 21 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 540 కిలో మీటర్ల విస్తరణ చేపట్టే 5 మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. ఇవి 2029-30 నాటికి పూర్తవుతాయని, వీటివల్ల 2 వేల 100 గ్రామాలు, దాదాపు 52 లక్షల మంది ప్రజలకు రైలు కనెక్టివిటీ మెరుగుపడుతుందని వెల్లడైంది. దేశంలోని ఢిల్లీ - హౌరా, ముంబై - హౌరా, ఢిల్లీ - ముంబై, ఢిల్లీ - గువాహటి, ఢిల్లీ - చెన్నై, హౌరా - చెన్నై, ముంబై - చెన్నై వంటి 7 హై డెన్సిటీ కారిడార్ల మార్గాల్లో మొత్తం నాలుగు రైలు లైన్లు చేపడుతున్నట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. 11 వేల కిలో మీటర్ల ఈ నెట్‌వర్క్ లో ఇప్పటికే 2 వేల కిలో మీటర్ల పనులు పూర్తయినట్లు తెలిపారు.

NSD

**PM CABINET**

కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం వల్ల ప్రయాణికుల రాకపోకలు వేగవంతం కావడంతో పాటు రైల్వే కనెక్టివిటీ , సరుకు రవాణా సామర్థ్యం మరింత పెరుగుతాయ ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపా రు. 10 వేల కోట్ల రూపాయల కు పైగా విలువైన ఐదు రైల్వే ప్రాజెక్టులు దక్షిణ భారతదేశంలో మెరుగైన రైలు అనుసంధానాన్ని పెంపొందిస్తాయని , తద్వారా లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నా రు.

NSD

**RAJNATH -SRI LANKA**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ - కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకేతో సమావేశమై, ఇరుదేశాల మధ్య భాగస్వామ్యానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీలంక వైమానిక దళానికి చెందిన L70 గన్స్ ఆధునికీకరణతో పాటు, రెండు దేశాల NCC, నేషనల్ డిఫెన్స్ కాలేజీల మధ్య సహకారం కోసం ఒప్పందాలు కుదుర్చుకున్నా రు. అలాగే భారత రక్షణ దళాలు నిర్మించిన మూడు బెయిలీ బ్రిడ్జిలను ఇరు నేతలు వర్చువల్‌గా ప్రారంభించారు. శ్రీలంక భూభాగాన్ని భారతదేశ భద్రతా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యకలాపాలకు వినియోగించనివ్వబోమని అధ్యక్షుడు దిస్సనాయకే స్పష్టం చేశారు. దిత్వా తుఫాను సమయంలో 'ఆపరేషన్ సాగర్ బంధు' ద్వారా భారత్ అందించిన

సహాయానికి, పునర్నిర్మాణ ప్యాకేజీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీలంకకు సహాయం అందించడం భారత్ బాధ్యతగా భావిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇది కొనసాగుతుందని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు.

NSD

**MANDAVIYA – BOCW**

కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ మహారాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఈనెల 11, 12 తేదీల్లో ముంబైలో భవన, ఇతర నిర్మాణ కార్మికుల జాతీయ సదస్సును నిర్వహిస్తుంది. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అధ్యక్షతన ఈ సదస్సు జరుగుతుంది. భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుల పనితీరును మరింత మెరుగుపరచడానికి, గత సంవత్సరం న్యూఢిల్లీలో జరిగిన జాతీయ కార్మిక సదస్సులో ప్రారంభించిన 'డిజిటల్ లేబర్ చౌక్', 'లేబర్ చౌక్-కమ్-ఫెసిలిటేషన్ సెంటర్లు', 'ఆన్‌లైన్ BOCW సెసా వసూలు పోర్టల్' వంటి మూడు ప్రధాన కార్యక్రమాల పురోగతిని సమీక్షించడానికి ఈ సదస్సు ఒక వేదికగా ఉపయోగపడుతుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**9TH NATIONAL NUTRITION MONTH**

ఉత్తరప్రదేశ్‌లోని వారాణాసిలో 9వ జాతీయ పోషణ మాసోత్సవాన్ని కేంద్ర మహిళా , శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి కేంద్ర మహిళా , శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ... 9వ జాతీయ పోషణ మాసం ద్వారా సుపోషిత , సశక్త భారత్‌ను నిర్మించాలనే తమ ప్రభుత్వ సంకల్పాన్ని మంత్రి అన్నపూర్ణా దేవి పునరుద్ఘాటించారు.

NSD

**IRAN-IRGC**

పర్షియన్ గల్ఫ్ లో అమెరికా దాడికి ప్రతికారంగా రెండు అమెరికా నౌకలతో పాటు 8 చమురు ట్యాంకర్లపై దాడి చేసినట్లు ఇరాన్‌కు చెందిన IRGC ప్రకటించింది. నిన్న పర్షియన్ గల్ఫ్ లోని 5 ఇరాన్ చమురు ట్యాంకర్లపై అమెరికా సైన్యం దాడి చేయడంతో, దానికి నిరసనగా తమ

నావికాదళం ఈ చర్య చేపట్టిందని IRGC తెలిపింది. అలాగే అమెరికా మద్దతుతో హోర్ముజ్ జలసంధిలోని నిషేధిత ప్రాంతంలోకి ప్రవేశించడానికి యత్నించిన 10 నౌకలను కూడా లక్ష్యంగా చేసుకున్నామని, హోర్ముజ్ జలసంధిపై తమ నావికాదళానికి పూర్తి నియంత్రణ ఉందనే విషయాన్ని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇరాన్ చమురు ట్యాంకర్లపై అమెరికా దాడులకు నిరసనగా జోర్డాన్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై కూడా తమ వైమానిక దళాలు దాడి చేసినట్లు IRGC వెల్లడించింది.

NSD

**DRI - NARCOTICS DRUG**

గత పదిహేను రోజులుగా దేశ వ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్లలో సుమారు 740 కిలోల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ తెలిపింది. ఈ క్రమంలో NDPS చట్టం కింద 13 మందిని అరెస్టు చేశారు. వాహనాల్లో ప్రత్యేకంగా తయారు చేసిన అరలు, రహస్య భాగాలు, ప్రయాణికుల లగేజీల్లో దాచి రోడ్డు , రైలు, విమాన మార్గాల్లో జరుపుతున్న మత్తుపదార్థాల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో తమ నిరంతర నిఘా కొనసాగుతుందని డిఆర్ఐ పేర్కొంది.

NSD

**NEPAL-DEATH**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో మరణించిన వారి సంఖ్య 1,365కి చేరింది. ప్రభావిత ప్రాంతాల నుండి మృతదేహాలను వెలికితీయడంతో ఈ సంఖ్య పెరిగింది. కాగా కనీసం 589 మంది విదేశీయులతో సహా దాదాపు 5 వేల 326 మంది గల్లంతయ్యారని, వారి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని నేపాల్ ప్రభుత్వం తెలిపింది. గుర్తింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత ఇప్పటివరకు 102 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. గుర్తించబడని 1,147 మృతదేహాలకు డిఎన్ఏ శాంపిళ్లను సేకరించి, భవిష్యత్తులో వారిని గుర్తించేందుకు వీలుగా భద్రతా సిబ్బంది శాస్త్రీయ పద్ధతిలో భద్రపరిచారు. ఈ విపత్తు వల్ల చైనా వైపు కూడా కనీసం 43 మంది మరణించగా, టిబెట్‌లో 500 మందికి పైగా గల్లంతయ్యారు.

NSD

**EVE WORLD PARA ARCHERY**

అహ్మదాబాద్‌లో జరిగిన వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్ స్టేజ్-3 ముగింపు రోజున భారత్ 2 స్వర్ణాలు, 4 కాంస్య పతకాలు సాధించింది. డబుల్ పారాలింపియన్ హర్విందర్ సింగ్, భావన జంట పారా రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో బంగారు పతకం గెలవగా, శీతల్ దేవి పారా కాంపౌండ్ మహిళల వ్యక్తిగత విభాగంలో బంగారు పతకం సాధించింది. అలాగే భావన, సరిత, శీతల్ దేవి - తోమన్ కుమార్ జంట, తోమన్ కుమార్ కాంస్య పతకాలను గెలుచుకున్నారు.

NSD

**EVE US OPEN TENNIS**

యూఎస్ ఓపెన్ టెన్నిస్ లో అమెరికా ఆటగాళ్లు బెన్ షెల్టన్, ఫ్రాన్సెస్ టియాఫో సెమీఫైనల్లో తలపడనున్నారు. క్వార్టర్ ఫైనల్లో షెల్టన్ డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ పై 6-7, 6-1, 6-3, 1-6, 7-6 తో గెలుపొందగా, టియాఫో - అలెక్స్ మిచెల్సెన్‌ను ఓడించి సెమీస్ చేరారు. ఇతర క్వార్టర్ ఫైనల్స్‌లో బెల్జియంకి చెందిన అలెక్సాండర్ బ్లాక్స్ - రష్యాకు చెందిన కరెన్ ఖచనోవ్ తోను, జర్మనీకి చెందిన అలెక్సాండర్ జ్వెరెవ్ - సెదర్లాండ్స్ కు చెందిన బోటిక్ వాన్ డి తోను తలపడతారు.

NSD

**SANJIO EP-I 09.09.2026**

**FUR. REV CABINET- RAILWAY**

The Union Cabinet has approved three multitracking railway projects with a total cost of more than ten thousand seven hundred crore rupees. Briefing media in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that these projects cover 14 Districts across West Bengal, Jharkhand, Odisha, Madhya Pradesh and Chhattisgarh, increasing the existing network of Indian Railways by about 656 kilometres. Mr Vaishnaw said that these projects are Kharagpur to Jharsuguda fourth Line, Katni to Pendra Road fourth Line and Bilaspur to Pendra Road third Line. The increased line capacity will significantly enhance mobility, resulting in improved operational efficiency and service reliability for Indian Railways. These multi-tracking proposals are poised to streamline operations and alleviate congestion.

The Union Cabinet also approved five multitracking projects covering 17 Districts across the states of Tamil Nadu, Andhra Pradesh, Karnataka and Telangana, increasing the existing network of Indian Railways by

about 540 kilometres. The total estimated cost of the projects is more than 10 thousand 21 crore and they are planned to be completed up to 2029-30. These routes include Arakkonam to Renigunta third and fourth Line, Whitefield to Bangarapet third and fourth Line and doubling of Hosur to Omalur line. The approved multi-tracking projects will enhance connectivity to approximately two thousand one hundred villages having a population of about 52 lakhs. Mr Vaishnaw informed that the government has decided to four lining or quadrupling of all the seven high density railway corridors. These routes are Delhi to Howrah, Mumbai to Howrah, Delhi to Mumbai, Delhi to Guwahati, Delhi to Chennai, Howrah to Chennai and Mumbai to Chennai Route. These routes covers 11 thousand kilometres Railway networks and four lining of 2000 kilometres has been completed. These approved projects for four lining are related to the high density raliway networks.

**<><>ANAND/BHANU/1657**

**SANJIO EP-I 09.09.2026**

**PM CABINET**

Prime Minister Narendra Modi has said that today's cabinet decision ensures faster passenger movement, stronger connectivity and additional freight capacity. In a social media post, Mr Modi highlighted that the five railway projects worth over 10 thousand crore rupees will foster better rail connectivity in South India and also benefit lakhs of people.

**<><>BHANU/1852 HRS**

**SANJIO EP-II 09.09.2026**

**EVE US OPEN TENNIS**

In US Open Tennis, American Ben Shelton and eleventh seed Frances Tiafoe have set up a semifinal clash in Men's singles. Eighth seed Shelton beat defending champion Carlos Alcaraz in a five-set thriller, 6-7, 6-1, 6-3, 1-6, 7-6 to enter the last four in New York today. Tiafoe defeated unseeded Alex Michelsen in the all-American quarterfinal clash last night. Both Shelton and Tiafoe will be chasing a maiden Grand Slam final appearance. 28th seed Belgian Alexander Blockx will face unseeded Russian Karen Khachanov in the quarterfinal tonight. Top seed Alexander Zverev of Germany will lock horns with Dutch player Botic van de Zandschulp in another quarterfinal tomorrow morning.

In Women's Singles, defending champion Aryna Sabalenka and third seed Jessica Pegula have set up a semifinal clash. Top seed Sabalenka defeated sixth seed Linda Nosková of Czech Republic in quarterfinal last night and Pegula overpowered 26th seed Emma Navarro in all-American last eight clash this morning. American sensation and fourth seed Coco Gauff will face fifth seed Mirra Andreeva of Russia while Second seed Elena Rybakina of Kazakhstan will lock horns with Qinwen Zheng of China in quarterfinal matches tonight. **<><><> PARAS/SWATI/NET/1604**

**SANJIO EP-II 09.09.2026**
**RAJNATH -SRI LANKA (Early)**

Defence Minister Rajnath Singh today met Sri Lankan President Anura Kumara Dissanayake in Colombo and both sides reaffirmed their commitment to work together for the welfare and development of both nations. They discussed ways to ensure the safety, security, peace and prosperity of the region. Both the leaders reaffirmed that as civilisational twins, close neighbours and maritime partners India and Sri Lanka will continue to work together for welfare of their people. During the meeting, Mr Singh conveyed Prime Minister Narendra Modi's warm greetings to Dissanayake. Extending a warm welcome to Raksha Mantri, President Dissanayake recalled his interactions with Prime Minister Modi and reiterated that Sri Lanka would never allow its territory to be used for any activities inimical to India’s security interests. India's High Commissioner to Sri Lanka, Santosh Jha and other officials were present during the meeting. Mr Singh arrived in Colombo yesterday for a three-day official visit to Sri Lanka, aimed at deepening bilateral defence and maritime cooperation.
**<<<>>> BISHAL/IANS/PIB/1600**

**SHAILESH DP-I 09.09.2026**
**MANDAVIYA - BOCW**

The Ministry of Labour and Employment in collaboration with the Maharashtra Government, will organise a National Conference on Building and Other Construction Workers (BOCW) in Mumbai on 11th and 12th of this month. The Conference will be chaired by Union Minister of Labour and Employment Dr Mansukh Mandaviya. The Ministry of Labour and Employment said that the Conference will provide an important platform to take stock of the evolving BOCW framework and strengthen the functioning of Welfare Boards. It said that the Conference will also review progress on

three major initiatives launched at the National Labour Conference held in New Delhi, last year. These initiatives are the State BOCW Digital Labour Chowk, Labour Chowk-cum-Facilitation Centres and Online BOCW Cess Collection Portal. The two-day programme will further deliberate on International Labour Mobility Pathways, skilling and employment opportunities, labour statistics and the labour stack.

**<><>NITIKA/ANAND/1347HRS**

**SANJIO EP-II 09.09.2026**

**EVE WORLD PARA ARCHERY**

Reigning Paralympics champion Harvinder Singh and world No. 1 Sheetal Devi led the charge as India signed off their World Archery Para Series Stage III campaign in Ahmedabad on a high, winning two gold and four bronze medals, on the final day today. World No. 1 and reigning world champion Sheetal Devi held her nerve in a dramatic shoot-off to win the para compound women's individual gold, while double Paralympics medallist Harvinder, paired with Bhawna, to clinch gold medal in the para recurve mixed team event. In the recurve mixed team final, double Paralympics medalist Harvinder and Bhawna made short work of China's Liang Qiurong and Xia Lei, winning 6-nil in straight sets. Bhawna then added another bronze in an all-Indian para recurve women's bronze-medal play-off, defeating compatriot Rajshree Rathod 6-nil.

Sheetal returned in the evening session and produced a composed performance against Kazakhstan's Aizada Seidan in a thrilling compound women's individual final. Sheetal, thus, completed a medal double, having earlier teamed up with Toman Kumar to win bronze in the compound mixed team event. India also picked up a bronze in the para compound women's individual event, with Sarita edging out China's Wang Huiting. The campaign ended with another bronze for Toman, as the world No. 1 and reigning world champion defeated Iraq's Abbas Kadhim in the para compound men's individual event for his second medal of the competition.

**<<<>>> PARAS/PTI/NET/1740**

**SANJIO DP-I 09.09.2026**

**DRI - NARCOTICS DRUG**

The Directorate of Revenue Intelligence (DRI) has seized around 740 kilogram cannabis and charas in during its operations across country in last fortnight. The Agency has also arrested 13 persons under the provisions of

the Narcotic Drugs and Psychotropic Substances Act. The seizures include around 709 kilogramg cannabis, 24.5 kg high-grade hydroponic cannabis and 5 kg charas.The series of operations demonstrates DRI's sustained focus on disrupting the trafficking of narcotic drugs through road, rail and air routes, including concealed consignments in specially created vehicle cavities, secret compartments and passenger baggage.

**<><>ANAND/1527**

**SHAILESH DP-II 09.09.2026**

**NEPAL-DEATH**

The death toll from the devastating flash floods in Nepal climbed to 1,365 on as more bodies were recovered from the affected areas. The rescue teams continued to search for 5,326 people, including at least 589 foreign nationals, who remain missing. According to the Nepal government the rescue teams recovered 363 bodies from Chitwan district, 226 from Nawalparasi East, 222 from Nawalparasi West, and 197 from Nuwakot. Similarly, 174 bodies were recovered from Rasuwa district, 75 from Gorkha, 70 from Dhading and 38 from Tanahu. So far, 102 bodies have been handed over to the family members after completing the identification process.

Security personnel have safely kept 1,147 unidentified bodies underground in accordance with all prescribed protocols, including the collection of DNA samples to facilitate their identification. The flash floods, triggered by an ice-rock avalanche near the Nepal-Tibet border on August 26, devastated towns and villages in northern and central Nepal. According to Chinese media reports, the disaster also killed at least 43 people on the Chinese side, while more than 500 people remain missing in Tibet.

**SANJEEV/NET/1313/HRS**

**SANJIO EP-II 09.09.2026**

**IRAN-IRGC**

Iran's Islamic Revolutionary Guard Corps (IRGC) claimed attacking two US vessels and eight oil tankers in the Persian Gulf in retaliation to a US attack on five Iranian tankers, media reports said today. In a statement, the IRGC said that its navy struck the vessels and inflicted heavy damage in retaliation to the US Army's aggression and malicious act

of attacking five Iranian oil tankers in the Persian Gulf yesterday. The statement further said that its naval forces also targeted 10 ships that sought to cross a prohibited and unsafe zone in the Strait of Hormuz with the US Army's support and provocation. The IRGC underlined that its navy is exercising complete management and control over the Strait of Hormuz. The IRGC announced that its aerospace forces had attacked a US air base in Jordan in retaliation for US attacks against Iranian oil tankers. The US Central Command said in a social media post today that its forces had destroyed five Iranian crude oil carriers yesterday in response to the IRGC's targeting of a US Navy warship with ballistic missiles twice over the past two days.

**<<<>>> BISHAL/IANS/1802**

**POSHAN-MAH-VARANASI**

The Union Ministry of Women and Child Development launched the 9th National Nutrition Month at Varanasi in Uttar Pradesh, today. Chief Minister Yogi Adityanath along with Union Minister for Women and Child Development Annapurna Devi inaugurated the programme. Speaking on the occasion the Union Minister said through the 9th National Nutrition Month, the government reiterates its commitment to a well-nourished and empowered India.